విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 14, మార్చి - 2024 4 పేజీలు

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు నెల్లూరులో ఘన స్వాగతం లభించింది. గవర్నర్ నెల్లూరు జిల్లాకు బుధవారం మధ్యాహ్నం2.50 గంటలకు చేరుకున్నారు. గవర్నర్‌ను నెల్లూరు ఎంపీ అదాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్,జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ,జిల్లా ఎస్పీ కె తిరుమలేశ్వర్ రెడ్డి నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం నెల్లూరు పట్టణంలో ఒకరోజు పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గవర్నను ప్రజాప్రతి నిధులు అధికారులు బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం5.30 గంటలకు నెల్లూరు నుండి బయలుదేరి వెళ్ళారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ విడుకోలు పలికారు.ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ్, జిల్లా ఎస్పీ డాక్టర్ కె.తిరు మలేశ్వర్ రెడ్డి,నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి మలోల, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చెప్పే అబద్ధమాటలను నమ్మొద్దు

వైకాపా ప్రభంజనం ఖాయం.. మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పి అధికారంలో రావడానికి కృషి చేస్తున్నారని ఎవరో నమ్మవద్దని వైకాపా ప్రభంజనం సృష్టించ బోతుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకా రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన మనుబోలు మండలం మడమనూరు గ్రామంలో చేనేతలకు మగ్గం పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేనేతలకు అండగా నిలవడంలో భాగంగా ప్రతి సంవత్సరం 24 వేల రూపాయలు అందజేసిందని తెలిపారు. గతంలో 141 మందికి చేనేత మగ్గాలు అందజేశామని ప్రస్తుతం 501 మందికి మగ్గాలను అందిస్తున్నామని తెలిపారు. మడమనూరు గ్రామంలో రెండు కోట్లతో సిమెంట్ రోడ్లు 1:30 కోటితో డ్రైన్లు తోపాటు ఇంటింటికి కుళాయి పథ కంలో త్వరలో మంజూరు చేసి అమలు చేయబోతున్నామని తెలిపారు. 2014లో టిడిపి బిజెపి జనసేన కూటమి ఇచ్చిన హామీలను విస్మరించి మరల 10 సంవత్సరాల తర్వాత 2024లో కూటమి ఏర్పడిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేశారని తెలిపారు. రైతులకు అన్ని వర్గాల ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి టికెట్ కి గ్యారెంటీ లేదని విమర్శించారు. ఆయన అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వది లేసారని విమర్శించారు. కరోనా

2లో

సీఏఏ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి

సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వివాదాస్పద పౌరసత్వ చట్టాన్ని తక్షణం ఉపసంహరించు కోవాలని సీపీఐ, సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. సిఏఏ చట్టాన్ని వ్యతిరేకిసూ ్తవామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరసన ర్యాలీ నిర్వ హించారు ఈ సందర్భంగా జరిగినసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శిమూలం రమేష్‌లు మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మతాలు మధ్య ప్రాంతాల మధ్య ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎన్ఆర్ సి, ఎన్ పిఆర్, సిఏఏ,వంటి చట్టాలను తీసుకువచ్చి ముస్లిం సోద రులను అనేక రకాలుగా పౌరుషత్వ నిరూపించు కోవాలన్నారు. దేశంలో ఎన్నికలు వచ్చే వేళ రైతు నల్ల చట్టాలను నిరుద్యోగులకు ఉపాధి ఒంటి హామీలు నెరవేర్చకుండా ప్రజలను పక్కతో పట్టిం చడానికి ఇలాంటి చట్టాలను ముందుకు తీసు కొస్తుందని ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచించి రాబోవు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి బిజెపి వంత పాడుతున్న టిడిపి జనసేన వైఎస్ ఆర్సిపి పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సిఏఏ చట్టాన్ని మార్చి నెల నుండి అమలు చేసేందుకు బిజెపి కుట్ర పూర్తిగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం మత రాజకీయాలకు తార్కానమని పేర్కొన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చేస్తున్నటువంటి అన్యాయాన్ని ప్రజాతంత్ర వాదు లంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక చర్యలనుఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,ప్రతిపక్ష పార్టీలుగుర్తించాలని, అలాగే సిఏఏ లాంటి చట్టాలను వ్యతిరేకించాలన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ చట్టాలను వెనక్కి తీసుకోకపోతేరాబోకాలంలో పెద్దఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో నిర్వహించేందుకు వామపక్ష పార్టీలుసిద్ధంగా ఉన్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం పారదర్శకం : సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పారదర్శకంగా చేయడం జరిగిందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండల కేంద్రం లోని పాత దళితవాడ, చలివేంద్రం గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను ఈసారి తనకు తప్పనిసరిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను సోమిరెడ్డి అభ్య ర్థించారు. తొలుత బిజెపి సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కాగుటూరు రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లి అక్కడ ఉన్న బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోనికి సోమిరెడ్డి రాగానే ఆయనకు శాలువాలతో, పోలా మాలలతో ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నియోజక వర్గంలో రైతులకు 9 గంటల విద్యుత్తు ఇస్తున్నామని చెబుతూ ఏడు గంటలు మాత్రమే సరఫరా చేయడం ఏంటని ప్రశ్నించారు. అలాగే నాణ్యమైన విద్యుత్తు, ఉచిత విద్యుత్తు అని పేర్లు పెట్టి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.9 గంటల విద్యుత్తు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హౌసింగ్, పంచాయతీ రాజ్ శాఖలలో మంత్రి స్టీలు, సిమెంటు అక్రమాలకు పాల్పడ్డాడని తెలిపారు, ఎస్టీల వద్ద బేస్మెంట్లు నిర్మిస్తామని దానికి రూ.30 వేల ఖర్చు పెట్టి 70000 డ్రా చేసుకున్నారని తెలిపారు. కృష్ణపట్నం పోర్టులో కనీస వేతనాల చట్టం అమలు చేయక పోవడం విచారకరమన్నారు. రోజువారి

2

అవకాశమివ్వండి..అభివృద్ధిచేస్తాం : కావ్యకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : టీడీపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) చేపట్టిన ఎన్నికల ప్రచారం బుధవారం మూడవ రోజూ కొనసాగింది. కావలి ట్రంక్ రోడ్డు పై ఒంగోలు బస్టాండ్ వద్ద నుండి ఆయన ప్రచారం ప్రారం భించారు. కావ్య పై వ్యాపారస్తులు అదే అభిమానం చూపారు. స్వయంగా ప్రతి షాపుకు వెళ్లి మ్యానిఫెస్టో అందజేసి మద్దతు తెలపాలని కోరారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించాలని, కావలిని అభివృద్ధి నడుపు తానని వ్యాపారస్తులను కోరారు. తమ వ్యాపార సంస్థ వద్దకు వచ్చిన క్రిష్ణారెడ్డి గారికి వ్యాపార వర్గాలు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో, బొకేలతో సత్కరిం చారు. ప్రచారం నిర్వహిస్తున్న క్రిష్ణారెడ్డితో సెల్ఫీ లు దిగడానికి, కరచాలనం చేయడానికి కొనుగోలుదారులు సైతం పోటీ పడ్డారు. మూడు దశాబ్దాలుగా కావ్య తో ఉన్న అనుబంధాన్ని వ్యాపార వర్గాలు గుర్తు చేసుకుంటూ మా మద్దతు మీకే నంటూ అభయమిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, కావలి నియోజకవర్గంలో తాను చేయబోయే పనులతో ఉన్న లోకల్ మేనిఫెస్టోలోని కార్యక్రమాలను వివరిస్తూ ప్రజ లను ఆకట్టుకున్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని తద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. దోశ పోసి, జ్యూస్ పిండి, కూలీలతో మమేకమై జనం కష్ట నష్టాలను తెలుసుకుంటూ ప్రచారం చేపట్టారు. కూరగాయల మార్కెట్‌లో వసతులు, వ్యాపారుల కష్ట లను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో ఎంతవరకు న్యాయం జరిగిందో తెలుసుకుంటూ బాధలను అలకిం చారు. పదివేల సాయం అంటూ చేసి, రెట్టింపు ట్రాఫిక్ జరిమానాలు విధిస్తున్నారన్న ఆటోవాలాల ఆవేదనను ఆయన విన్నారు. దినసరి కూలీ ఐదారు వందలు వస్తున్నప్పటికీ, పెరిగిన ధరలతో వచ్చే ఆదాయం ఏ మూలకు రావడం లేదన్న మహిళల ఆవేదన తెలుసు కున్నారు. బస్సు చార్జెస్ 100 శాతం, ఇంటి టాక్స్, కరెంట్ బిల్లులు 100 శాతం పెంచి ఇల్లు గుల్ల చేస్తున్న జగన్ ప్రభుత్వం పై జనం మండిపాటును ఆయన శ్రద్ధగా విన్నారు. తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ని ఎంపీగా గెలిపించాల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, వార్డు నాయకులు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తా

రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపే..ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ఉద్ఘాటన

విశాలాంధ్ర-జలదంకి : రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపే చూస్తున్నారని కార ణం టిడిపి తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందనేది ప్రజల ఆకాంక్షగా ఉందని ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ,జనసేన, టిడిపి పార్టీల అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. మంగళవారం జలదంకి లోని స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో జలదంకి మం డల టిడిపి కార్యకర్తల, నాయకుల పరిచయ కార్య క్రమం జరిగింది. మొట్టమొదటిసారిగా పార్టీ నాయ కులతో కాకర్ల సురేష్ సమావేశం కావడంతో మండ లంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సా హంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రెండు మారిందని రేపు జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కారణం రాజధాని విషయంలో, రోడ్ల పరిస్థితి అధ్వా నంగా మారడం, నిరు ద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో పాటు, అనేక సమస్యలు రాష్ట్రం లో ఉన్నాయని, అందు వలననే రాష్ట్ర ప్రజలు టిడిపి వైపు మొగ్గుచూపుతున్నారు అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే జనసేన బిజెపిలతో కలిసి పనిచేయ డానికి మూడు పార్టీలు కలిసి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల బరిలో నిలిచాయన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండ లాలలో ఒకే విధంగా పార్టీ కార్యాలయాలను నిర్మిస్తా నని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తన వద్ద పిఏ అంటూ ఎవరు ఉండరని ప్రతి ఒక్కరు తనతో మాట్లాడవచ్చని వారి సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానని పార్టీ నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.. కాకర్ల సురేష్ మాటలు జల దంకి మండల టిడిపి శ్రేణుల్లో జోష్ నిం పింది. తాను రెండు సంవత్సరాలుగా కాకర్ల ట్రస్ట్ ప్రారంభించి

2

ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. 8 మండలాలలో ప్రతి గ్రామంలో వివిధ వర్గాల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాల ను అందిస్తూ, దాదాపు లక్ష మంది ప్రజలకు దగ్గరయ్యా నన్నారు. తాను నియోజకవర్గంలో ఉండనని అమెరికాలోనే ఉంటానని వైసిపి నేత మేకపాటి రాజగోపాల్ రెడ్డి అంటున్నారని, ఎక్కడికి వెళ్ళేది లేదని, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకే ఇక్కడకు వచ్చానని స్పష్టం చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ బాబు ఆశయాలకు అనుగుణంగా, ఉదయగిరి మాజీ శాసన సభ్యులు, పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు , కావలి నియోజకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిల ఆధ్వర్యంలో 8 మండలాల పార్టీ నాయకులతో కలసి ఉదయగిరి కోటపై టిడిపి జండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను గెలిపించుకుందామని మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజులలోనే మండల పార్టీ సమావేశం కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి మండలంలోని చిన్న కార్యకర్త నుంచి ప్రతి నాయకుడితో కలిసి మాట్లాడాలని మంచి నిర్ణయం తీసుకోవాలని, అలా అయితేనే జలదంకి మండలం లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని కమ్మవారిపాలెం నాయకులు కరియావుల అప్పలనాయుడు అన్నారు. జలదంకి మండలం రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన మండలమని, ఈ మండలం నుంచి పలువురు పాత నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా ప్రజాసేవ చేశారని, ఈ మండలానికి చెందిన కావ్య కృష్ణారెడ్డి కావలి అభ్యర్థిగా ప్రస్తుతం పోటీలో ఉండడం ఉదయగిరి నియోజకవర్గానికి కూడా కలిసొచ్చే కాలంగా అప్పలనాయుడు అభివర్ణించారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి త్వరలో టిడిపిలోకి వస్తున్నారనే సమాచారం ఉందని అది కూడా జరిగితే ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాకర్లను గెలిపించు కోవడం నల్లేరు మీద నడకేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, సర్పంచ్ లు ఉన్నం సరస్వతి, మంగళ తిరుమల, ఎస్సీ సెల్ నాయకులు ఉప్పుటూరి సుధీర్ బాబు, ఏగూరి రఘు,మండల పార్టీ నాయకులు తిరుమల రెడ్డి తదితరులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు చెప్పే అబద్ధమాటలను నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో కోట్ల రూపాయల కానుకలను ప్రతి కుటుం బానికి అందజేశామని పేర్కొ న్నారు. ప్రతి అవ్వాతాతలకు నిద్ర లేవగానే పేదవాడి చేతికి పెన్షన్ అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 24 వేల రూపాయలు పుట్టి దాన్నే విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీలను విస్మరించిన చంద్రబాబు కంటే ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి అని ప్రజలు గమనించి, రాబోయే ఎన్నికల్లో పటం కట్టాలని సూచించారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన మంత్రి కాకానికు మారం రెడ్డి ప్రదీప్ రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రఫీ బొకేలు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ ,మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ,గుండాల ఆదినారాయణ, సర్పంచ్ ఆవుల వెంకట రమణయ్య, సురేంద్ర రెడ్డి, నరేంద్ర, వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్, సి ఐ. రాంబాబు, పోలీస్ సిబ్బంది గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం పారదర్శకం : సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కూలీలు ఉదయం 8:30 గంటలకు వెళితే సాయంత్రం ఐదు గంటలకు తిరిగి బయటకు వస్తారని సుమారు 9 గంటల పని చేస్తున్న వారికి పోర్టు యాజమాన్యం 350 రూపాయలు దినసరి కూలి ఇస్తే, అందులో మంత్రి కాకాని అనుచరులు వంద రూపాయలు తీసుకుని కేవలం 250 రూపాయలు మాత్రమే కూలీలకు ఇస్తున్నారని, మానవత్వపు విలువలు కూడా వారికి లేకపోవడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో మంత్రి అనుచరులు చేసే కలెక్షన్ల నుండి మంత్రికి కమిషన్లు అందుతున్నాయని ఆరోపించారు. అధికారులు మంత్రి చెప్పిన వాటన్నింటికీ తల ఊపి తప్పులు చేయవద్దని, సమస్య వస్తే మంత్రి తప్పుకుని అధికారులను బలి చేస్తాడని ఈ విషయాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే తాను చేసిన వారిని వదిలిపెట్టనని తెలిపారు. అలాగే అవినీతి, దుర్మార్గపు పాలనను అంతం ముందుంచేందుకై టీడీపీ, బిజెపి, జనసేన ఒక్కటై ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తప్పనిసరిగా పై మూడు పార్టీల అభ్యర్థులు పోటీ చేసిన చోటల్లా బంధువులతో కూడా చెప్పి ఈ మూడు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అలాగే పై మూడు పార్టీల సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం ఈనెల 15వ తేదీన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు. పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు ముని రెడ్డి, అక్కయ్య గారు ఏడుకొండలు, బోలిగర్ల శ్రీనివాసులు, ఏ కొల్లు కోదండ రామయ్య, రాగల శివకృష్ణ, ఎల్లం గా రి చిన్న రమణయ్య,కొత్తపల్లి రమేష్, షఫీ ఉల్లా, రమణమ్మ, సతీష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, దీనయ్య, భాస్కర్, దువ్వూరు సతీష్, కాంతారావు, మోహన్ రావు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణగా మేమున్నాం.. ఓటుహక్కును వినియోగించుకోండి

విశాలాంధ్ర-అనంతసాగరం: ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్పి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సహకారంతో పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుందని స్థానిక ఎస్ఐ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన బిఎస్ఎఫ్ బలగాలు స్థానిక పోలీసులు కలిసి బుధవారం స్థానిక అనంత సాగరం, శంకర్ నగరం, రేవూరు,మినుగల్లు గ్రామాలలో పుర వీధుల్లో తిరుగుతూ ఫ్లాగ్ మార్చ్. ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రక్ష ణగా మేమున్నాం స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. ఎన్నికలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ప్రజలకు సూచించారు. అన్ని గ్రామాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారని సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి ఎలాంటిఇబ్బంది కలగ కుండా ఓటు వినియోగించెటట్లు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ దళాలు, ఎస్సై ఏఎస్ఐ మస్తాన్ పాల్గొన్నారు.

రవ్వా శ్రీనివాసులు సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, వాసవి క్లబ్ లెజెండ్స్ కందుకూరు ప్రెసిడెంట్ సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు సహకారంతో కందుకూరు పట్టణంలోని కేజీబీవీ విద్యాలయం లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, మీ తల్లిదండ్రులకు మీకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, మీ పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అప్పుడే దాతలు చేసే సేవకు సంతృప్తి కలుగుతుందని అన్నారు. ప్రిన్సిపల్ స్వాతి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు ఎల్ ఐ సి ఏజెంట్, సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు, సోమిశెట్టి శశాంక్ పాల్గొన్నారు.

సాగరంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని అంగన్వాడీ సెంటర్-5లో పోషణ పక్వాడ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ నూర్జహాన్ బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల ఉద్దేశించి మాట్లడుతూ అంగన్వాడీ కేంద్రాములో ఇచ్చే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అని వాటిని ఎవరు వృధా చేయకుండా తినాలని అన్నారు. వాటివలన శరీరంలో పోషకాల శాతం పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ హబిబ్,ఏఎన్ఎం ఖజమ్మా, ఆశ వర్కర్స్ సాబిర తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో ఎన్నికల కోడ్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతసాగరం : మండల కేంద్రమైన అనంత సాగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజాభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ ఉద్యోగస్తులు, పంచాయతీ కార్యదర్శుల, గ్రామ రెవెన్యూ అధికారులకు ఎన్నికల కోడ్పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పార్లమెంట్, శాసనసభ ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల సంఘం కోడ్ ప్రకటించగానే అమలుచేయాలన్నారు. గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు ఫోటోలు తొలగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రమేష్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మాజీ ఏఎంసీ మన్నెటి వెంకట్ రెడ్డి మేకపాటి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు నియోజకవర్గం లోని రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు పార్టీ కార్యకర్తలు నాయకులు ఐక్యమత్యంతో కలిసి పనిచేసే నెల్లూరు తెదేపా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి కాకర్ల సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మెట్ట ప్రాంతం ఆయన ఉదయగిరి అభివృద్ధి చెందాలన్న నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు

ముమ్మరంగా కావ్య క్రిష్ణారెడ్డి పర్యటన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పాతూరుకు చెందిన మాజీ కౌన్సిలర్ కోనంకి మాలకొండయ్య కి కావలి టీడీపీ-జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. పాతూరులోని మాలకొండయ్య నివాసంలో ఉత్తరక్రియల కార్యక్రమం నిర్వహించారు. వారి నివాసానికి చేరుకున్న క్రిష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 5వ వార్డు ఇంచార్జి చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్ యాదవ్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం కావలి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ తండ్రి విశ్రాంత ఎంఈవో బిట్రగుంట సుబ్బారావు కి ఆయన నివాళులు అర్పించారు. వారి నివాసానికి చేరుకొని సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కావేటి చిన కోటయ్య, ఖమర్ బాబు, గుంజి ప్రసన్న కుమార్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ బహిరంగ సభకు ఇంటూరి నాగేశ్వరరావు భూమిపూజ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద నారా లోకేష్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు భూమి పూజ బహిరంగ సభ ఏర్పాట్లు, జనసమీకరణ అంశాలపై ఏలూరి క్యాంప్ కార్యాలయంలో లోకేష్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో కలిసి సమావేశానికి హాజరైన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఉమ్మడి ప్రకాశం నాయకులు పాల్గొన్నారు

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు సందర్భంగా రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గంగయ్య పర్య వేక్షణ సూపర్ డెంట్ సిహెచ్ శివ భాస్కర్ రావు అద్వార్యాన ప్రజాప్రతినిధులతో కలిసి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాపూరు మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి, నల్ల వడ్ల వేంకటరమణారెడ్డి,కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి,ఇసుళ్ళ సూర్య ప్రకాష్,సిద్దవరం సర్పంచ్, మండల పరిషత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి: కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగం పై తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సహాయ ఎన్నికల అధికారి నెహ్రూ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధ వారం వారు మాట్లాడుతూ కొత్త ఓటర్ల ఎన్రోల్మెంట్ చేయడం అన్నీ మండలాల వీఆర్వోలతో కలుపుకొని కొత్తగా ఓటు వచ్చిన యువకులను ఉత్తేజ పరుస్తూ ఓటు వేయించాలని కోరారు. బాధ్యత గల మంచి నాయకుని ఎన్నుకొనుటకు యువతకు ఓటు ఒక ఆయుధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏటీఎం కాజారాంతుల్లా హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంట్రల్‌పై ఆకస్మిక తనిఖీ-డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ప్రియంవద

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిధిలో గల కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ , సంకల్ప హాస్పిటల్ మరియు తూర్పు వడ్డిపాలెం సందు అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్ కందుకూరు స్కానింగ్ సెంటర్లను కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం ప్రియం వద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్కానింగ్ రికార్డులనుపరిశీలించారు.ఈ సందర్భంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం లేదా ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అలాంటి సెంటర్లపై పి సి పి ఎన్ డి టీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఎం పి హెచ్ ఓ షేక్ ఆరిఫుల్లా పాల్గొన్నారు.

సతీష్‌కు మేకపాటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి: కలిగిరి మండలం కుమ్మరి కొండూరు చెందిన గాలి బోయిన సతీష్ గత కొద్దిరోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాత వేదతో బాధపడుతున్నారని స్థానిక సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా బుధవారం దుత్తలూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేకపాటి అభినయ్ రెడ్డి సతీష్ కు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కుమ్మరి కొండూరు మాజీ సర్పంచ్ నూటి జనార్ధన్ సచివాలయ కన్వీనర్ బంక ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమం గురించి మాట్లాడే కనీస అర్హత జగన్ రెడ్డికి లేదు

టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ధ్వజం

విశాలాంధ్ర-కొండాపురం: మేదరమెట్లలో ఏర్పాటు చేసిన గ్రాఫిక్స్ సభతో జగన్ రెడ్డికి బొమ్మ త్రీడీలో కనిపించింది. ఎన్ని కుయుక్తులు పన్నినా తెలుగుదేశం పార్టీదే అధికారమని అర్థమై పిచ్చిపట్టినట్లు వ్యవహరించాడని టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ధ్వజమెత్తారు. ఈ మేరకు నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాటాడుతూ తాను తిరిగి ముఖ్యమంత్రి కాకపోతే ప్రజలు బతకడమే కష్టం అనేలా జగన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పందంగా ఉంది. ప్రజల ధన మాన ప్రాణాలను హరించే జగన్ రెడ్డి ఈ విధంగా మాట్లాడుతుంటే అతని మానసిక స్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది కాక.. మరోసారి అధికారం కోసం అర్రులు చాస్తున్న తీరు చూస్తే సిగ్గేస్తోందన్నారు. ఇలాంటి దుర్మార్గుడిని ముఖ్యమంత్రి చేసుకున్నందుకు తెలుగు ప్రజలంతా క్షోభిస్తున్నారు. అన్న ఎన్టీఆర్ తొలి సారిగా సంక్షేమానికి పునాది వేశారు. దానికి చంద్రబాబు సాధికారతను జోడించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు 130 సంక్షేమ పథకాలను రద్దు చేసి, నిస్సిగ్గుగా చంద్రబాబు వస్తే పథకాలు ఆపేస్తాడంటున్నాడు. 750 హామీలిచ్చిన జగన్ రెడ్డి అందులో ఎన్ని అమలు చేశాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 750 హామీల్లో ఎన్ని అమలు చేశావ్? మద్య నిషేధం ఏమైంది? నిషేధించకే ఓటు అడుగుతా అన్నావ్. కానీ, నాసిరకం మద్యం అమ్ముతూ 30 వేల మంది ప్రాణాలు తీశావన్నారు. మరో వంద బ్రాండ్లు తేవడానికి సిద్ధం? ఉద్యోగ నోటిఫికేషన్లివ్వకుండా జీవితాలు నాశనం చేయ డానికా సిద్ధం.? గ్రాడ్యుయేట్స్‌నీ కాళ్ల దగ్గర తొక్కిపెట్టడమే నీ అజెండా. యువతకు ఉద్యోగాలిచ్చి, ఉపాధి కల్పించడం మా అజెండా. బోత్ ఆర్ నాట్ సేమ్ అని ఎద్దేవా చేశారు. ఎంతో ఆర్భాటంగా చెప్పుకునే వారి పార్టీ పేరులోని యువజనులు, శ్రామికులు, రైతులేమైనా సంతోషంగా ఉన్నారా? వారికి ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అన్నారు. ఉద్యోగస్తుల్ని దగా చేసి, మహిళల్ని మాయ చేసిన మాయగాడు జగన్ రెడ్డి అని విమర్శించారు.130 సార్లు బటన్ నొక్కానని చెబుతున్న జగన్ రెడ్డి.. రద్దు చేసిన 130 పథకాల గురించి మాట్లాడే ధైర్యముందా? వాటిపై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. చిలకలూరి పేటలో 17వ తేదీన జరిగే సభ ద్వారా చూపిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా, సామా జికంగా రాజకీయంగా ప్రోత్సహిస్తాం. కూటమి అధికారంలోకి రావడం తథ్యం. ఫేక్ సీఎంని, ఫేక్ పార్టీని రాష్ట్రం నుండి పారద్రోలడం తథ్యమని గంజాం సవాల్ చేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఐసిడిఎస్ ముత్తుకూరు సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. బుధ వారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్లపూడిఅంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదితేదీ నుండి ఏప్రిల్ 24 వరకు పౌష్టికాహారమాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు ,బాలింతల్లో రక్తహీనత నివారించవచ్చునన్నారు. అలాగే ప్రసవ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను అరికట్టవచ్చుని ఆరోగ్యకరమైన బిడ్డకు జననం ఇవ్వొచ్చని తెలిపారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తమ ఆహారంలో భాగం చేసుకోవాలని వీటిని విరివిగా ఉపయోగించడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఉపసర్పంచ్. అల్లంపాటి గోపాల్, తాళ్లపూడి సచివాలయం కన్వీనర్ దువ్వూరు హరికృష్ణ, అంగన్వాడీ వర్కర్లు శారద, సుభాషిని శ్రీలత పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూతతో మారనున్న అక్కాచెల్లెల భవిత

విశాలాంధ్ర - ఉలవపాడు : వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వెలుగు ఎపియం నవీన్‌అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరికి18750లు నాలుగు విడత వైయస్సార్ చేయూత నగదును వారి బ్యాంకుల్లో జమ చేయడం జరిగిందన్నారు. మండలంలో 1511 స్వయం సహాయక సభ్యులకు సుమారు 7 కోట్ల రూపాయలుమహిళల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలకు సహాయం చేయాలని ఉద్దేశంతో వారికి ఆర్థిక తోడ్పాటు కావాలని ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ఇన్ని కష్టాలు ఎదురైనా వైయస్సార్ చేయూత పథకాన్ని నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు అందివ్వడం గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. అనంతరం వైయస్సార్ చేయూత చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీపీ వాయిల మస్తానమ్మ కో ఆప్షన్ ఖాదర్ బాషా ఈఓఆర్డీ చెంచమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

బేతనిపేటకు చెందిన పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - బిట్రగుంట : బోగోలుమండలం బేతని పేటకు చెందిన పలువురు బుధవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గుంటగాని రాజ్ కుమార్, గోసాల విజయ్ కుమార్ తాతపూడి ప్రదీప్, గుంటగాని వెంకటేశ్వర్లు జి.రజిని కుమార్, తదితరులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీనివీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి నియోజకవర్గ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని వారిని కోరారు. పై కార్యక్రమంలో ముంతాల వెంకయ్య గోచిపాతలసంజయ్, బంకప్రదీప్, నెల్లూరుపిలోమన్ రాజ్, గోసాలశ్యాం, అంపోల జయానంద్, జి. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో భూకబ్జాదారులను కట్టడి చేయండి-జనసేన వీర మహిళ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని రాపూరు మేజర్ పంచాయతీలోని సచివాలయం 3పరాధి లోని మద్దులు మడుగు సమీపంలో నిఇందిరమ్మ కాలని లో భూఆక్రమణలపై ఎమ్మార్వో, ఎంపీడీవోలకు ఫిర్యాదు చేసినట్లు జనసేన మండలవీర మహిళ కొండాపురం కస్తూరి తెలియజేశారు. ఈ సందర్భంగా కస్తూరి మి డియాతో మాట్లాడుతు ఇందిరాకాలనీలో 50 సంవత్సరాల క్రితం నుంచి బడిగా ఉపయోగించుకుంటున్న నిరుపయోగంగా వున్న ప్రభుత్వ పాఠశాలను తొలగించి ఆక్రమించుకుని సిమెంట్ రాళ్లతో ఇల్లు కట్టుకున్న వానా దయాకర్ అతని భార్య వాన ప్రియాంకలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులను అధికారులు కాపాడాలని భవిష్యత్తులో గ్రామానికి సంబంధించిన బడిగా గాని కమిటీ హాల్ కానీ కట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అధికారులు ఇప్పటికైన ప్రభుత్వ భూమలను కాపాడాలని మండల తాహసిల్దార్‌కు, ఎంపిడిఓకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఎంఎసి మాజీ చెర్మన్ కందెకు బైక్ ప్రమాదం.. పరామర్శించిన టిడిపి ప్రముఖులు

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని గోనుపల్లి స్థానికులు ఎంఎసి మాజీ చెర్మన్ కందె రమణయ్యకు ఇటీవల ద్విచక్ర వాహనంపై ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలిసి రాపూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర్లు రెడ్డి,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగల్ల రత్నయ్య,మండల నేతలు పరామర్శించారు.

అంగన్వాడీలో పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట 1 అంగన్ వాడి సెంటర్ నందు "పౌష్టికాహార పక్షోత్సవం" కార్యక్రమం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా సూపర్ వైజర్ లక్ష్మి దేవమ్మ హాజరై, బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం దూబగుంట గ్రామ మహిళలతో ర్యాలీ నిర్వహించి , అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు నల్లపు మాధవి, బేబీ రూన్సీ, స్వాతి, సునీత, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు,

బద్దెవోలులో పోస్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని బద్దెవోలు గ్రామన్యూ అంగన్వాడీ సెంటర్లో పోష్టికాహార మసోత్సవాలు ఐసిడిఎస్ మనుబోలు ప్రాజెక్ట్ సూపర్వైజర్ రమణమ్మ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఏప్రిల్ 24 వరకు పోస్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తారన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు ,బాలింతల్లో రక్తహీనత నివారించవచ్చిని, అలాగే ప్రసవ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను అరికట్టవచ్చని ఆరోగ్యకరమైన బిడ్డకు జననం ఇవ్వొచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తమ ఆహారంలో భాగం చేసుకోవాలని వీటిని విరివిగా ఉపయోగించడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ ,ఆశ సుందరమ్మ, చందన, మురళి, అంగన్వాడి టీచర్ దోసానమ్మ, రాధ, అంబిక, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ అవుతున్న వైసీపీ..పుంజుకుంటున్న టీడీపీ
సర్వేపల్లిలో సైకిల్ అదే హోరు..అదే జోరు
సోమిరెడ్డి నాయకత్వానికి ఏకపక్షంగా ప్రజల మద్దతు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామం నుండి వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 25 కుటుంబాలు నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో బుధవారం అక్కంపేట గ్రామ నాయకులు ఏలూరు కోదండరామిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో ఇనమడుగు భాస్కర్ రెడ్డి,మీరా సాహెబ్,పెద్ద పెంచలయ్య, బాబు సాహెబ్, మస్తాన్ సాహెబ్, రమేష్ రెడ్డి, వాసు, శ్రీహరి,విజయ్, సుధాకర్,రామయ్య, రమణయ్య, మోహన్, ఏడుకొండలు, వీర రాఘవయ్య, మాతంగి రమణయ్య,రవి, శ్రీనివాసులు, తదితరులు వున్నారు. వారికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.

కావ్యకు మత్స్యకార యువత మద్దతు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట, అన్నగారి పాలెం పంచాయతీ తెలుగుదేశం పార్టీ - జనసేన నాయకుల ఆధ్వర్యంలో తుమ్మలపెంట నుండి పెద్ద ఎత్తున యువత బుధవారం బైక్ ర్యాలీ చేపట్టారు. తుమ్మలపెంట, అన్నగారిపాలెం యువత చేపట్టిన ఈ భారీ బైక్ ర్యాలీ తుమ్మలపెంట నుండి కావలి టీడీపీ కార్యాలయం వరకు సాగింది. టీడీపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డకి తమ మద్దతు తెలిపారు. అనంతరం కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నేను గెలవాలని నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.తుమ్మలపెంట రోడ్డు వలన మత్స్యకారులు పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. ఈ ఎమ్మెల్యే ఉన్నన్ని రోజులు తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం ముందుకు సాగదు అని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డును ప్రారంభిస్తానని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్ కట్టే సమయంలో మత్స్యకారులతో అనుబంధం ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించిన హార్బర్‌లో మౌలిక వసతులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవానికి సిద్ధమైన ముఖ్యమంత్రిని కేంద్ర ప్రభుత్వం చివాట్లు పెట్టడంతో పోర్టు ప్రారంభోత్సవం ఆగిందన్నారు. చెయ్యవలసిన పెండింగ్ పనులు చేయకుండా, మత్స్యకారులకు అందించవలసిన రాయితీలు అందించకుండా ఎలా ఓపెన్ చేస్తారని కేంద్రం ప్రశ్నించడంతో ప్రారంభోత్సవం ఆగిందని, ఆ మాత్రం పరిజ్ఞానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. మత్స్యకారుల సమస్యలు ఏరోజైనా ముఖ్యమంత్రి తో ఈ ఎమ్మెల్యే చర్చించారా? అని ప్రశ్నించారు. ఎలాంటి అశ్రద్ధ వహించకుండా, నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఈ ఎమ్మెల్యే ని సాగనంపేల ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కి ఓటేయ్యాలని కోరారు. కావలి ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీ గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు..

నేడు జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి
కార్మిక రైతు సంఘాల నేతల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగాఈనెల14వ తేదీజరిగే నిరసన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాసులు పిలుపునిచ్చారు. బుధవారం నెల్లూరులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగాలపై ఏకపక్షంగా దాడులు చేయటాన్ని నిరసిస్తూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న రైతన్నలపై అక్రమ కేసులు బలయించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనిపోరాటంచేయవలసిన దుస్థితిఏర్పడిందని, ఎన్నో సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి కార్మికుల హక్కులను కాలరాశి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చి కార్మికుల హక్కులను కాలర్ రాస్తున్నారని తక్షణం ఈ నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దొడ్డిదారిన నల్ల చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న భారతీయ జనతా పార్టీ వ్యవసాయ రంగాన్ని ఆదానిఅంబానీలకు దారాదత్తం చేస్తుందని వారుఆరోపించారు. రానున్నఎన్నికలలో బిజెపిని ఓడించాలని ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనఉన్నదని వారన్నారు. ఈసమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ముదివర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు బాలుడి మృతి
కుటుంబ సభ్యులకు కాకర్ల పరామర్శ

విశాలాంధ్ర-ఉదయగిరి : దుత్తలూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన ఓ బాలుడు నిద్రిస్తున్న సమయంలో నాగుపాము కాటేయడంతో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దుగ్గిపోయిన కృష్ణమూర్తి నాగలక్ష్మి కుమారుడు శివరామ కృష్ణ మంగళవారం రాత్రి నిద్రి స్తున్నారు. మంచం పైనుంచి చెయ్యి క్రిందకు వదిలి నిద్రిస్తున్న సమయంలో నాగుపాము కాటేసిందని తెలిపారు. బాధతో తల్లడిల్లుతున్న శివరామకృష్ణను వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

కాకర్ల సురేష్ ఆర్థిక సాయం

మృతి చెందిన శివరామయ్య కుటుంబాన్ని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పరామర్శించారు. రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. కుటుంబ సభ్యుల రోదనలు కాకర్ల సురేష్‌ను సైతం కంటతడి పెట్టించాయి. బాలుడి మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట కాకల వెంకట్, సునీల్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు..

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది.?

విశాలాంధ్ర-కొండాపురం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ అధికారుల పర్యవేక్షణ కొరవవడంతో లక్ష్యం నీరుగారుతుంది. గ్రామ ప్రజలు వివిధ పనుల కోసం మండల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఉండేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయ ప్రవేశపెట్టింది. సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే ప్రజలు వెనుతిరిగి వెళ్తున్నారు. మండల కేంద్రం కొండాపురం లోని గ్రామ సచివాలయ కార్యాలయం బుధవారం ఉదయం 10: 30 గంటలయినా తలుపులు తీర్చుకోలేదు. మండల అధికారుల పర్యవేక్షణ ఉండకపోవడంతో సిబ్బంది ఆలస్యంగా రావడం, ఎప్పుడు పడితే అప్పుడు వెళ్ళడం జరుగుతుంది. దీంతో కొంతమంది గ్రామస్తులు ఈ విషయాన్ని మండల అభివృద్ధి అధికారిని సంప్రదించగా రేపటి నుంచి పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. అన్ని సచివాలయ కార్యాలయాలు సమయపాలన తప్పక పాటించాల్సిందేనన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-గుడ్లూరు : ఎదగడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని కందుకూరు శాసనసభ్యులు మహేదర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన గుడ్లూరు ఎలిమెంటరీ స్కూలు ఆవరణంలో నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏపిఎం అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడుతూ 45 సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాలు వయసు ఉన్న ప్రతి ఒక్కరికి18750లు నాలుగు విడత వైయస్సార్ చేయూత నగదును వారి బ్యాంకుల్లో జమ చేయడం జరిగిందన్నారు. మండలంలో 2921 స్వయం సహాయక సభ్యులకు 5 కోట్ల 47 లక్షల68 వేల750 మహిళల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలకు సహాయం చేయాలని ఉద్దేశంతో వారికి ఆర్థిక తోడ్పాటు కావాలని ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ఇన్ని కష్టాలు ఎదురైనా వైయస్సార్ చేయూత పథకాన్ని నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు అందివ్వడం గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఉన్న ప్రతి హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. అనంతరం వైయస్సార్ చేయూత చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ,ఎంపీపీ పులి రమేష్, ఎంపిటీసీ మోర బోయిన శ్రీరాములు, గుడ్లూరు సర్పంచ్ పాలకుర్తి శంకర్, ఈఓఆర్డి వెంకటేశ్వర్లు, , తదితరులు పాల్గొన్నారు.

అజయ్ రెడ్డిని పరామర్శించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: వైకాపాజిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమురు అజయ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రోసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మనుబోలులోని ఆయన నివాసంలో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం గురించి తెలుసుకుంటూ పలు రాజకీయ విషయాలను మాట్లాడారు. అదేవిధంగా జడ్పీటిసి చిట్టమూరు అనితమ్మ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అన్నమాల ప్రభాకర్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నవకోటి, దయాకర్, తదితరులు ఉన్నారు.

బోగోలులో టీడీపీ మిత్రపక్షాలతో సమన్వయ కమిటి సమావేశం

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలతెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటినాగేశ్వరావు ఆధ్వర్యంలో బుధవారం మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయకమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కావలినియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దగ్గుమాటివెంకటకృష్ణారెడ్డి గెలుపులకు కృషి చేయాలన్నారు. మండలంలో జరిగే ప్రతి కార్యక్రమం ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి జనసేన అధ్యక్షులు తిరుమలశెట్టి వెంకటేష్ బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు జనసేన ప్రధాన కార్యదర్శి గంగపట్ల సురేష్ కుమార్ తెలుగుదేశం జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కాంద్ర రఘురామయ్య టిడిపి నాయకులు లక్కాకుల మాధవరావు పి. మనోహర్ యం. అమర్ అహ్మద్ భాష జానకి రామయ్య జనసేన సెక్రెటరీ యల్లపల్లి శీను జనసేన సెక్రెటరీ అమీర్ శెట్టి కాలేబు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తి పంటలను పరిశీలించిన ఆత్మ డిపిడి

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలపరిధిలోని బసిరెడ్డిపాలెం, దారకనిపాడు, పూరేటిపల్లి వివిధ గ్రామాలలో సాగు చేస్తున్న ప్రత్తి పంటలను ఆత్మ డి.పి.డి. శివ నారాయణ ఆధ్వర్యంలో సందర్శించారు. ప్రస్తుతం ప్రత్తి పంటలో అక్కడక్కడ పేను బంక, పచ్చ దోమ తెల్ల దోమ వంటి రసం పీల్చే పురుగులు గమనించారు. దీని నివారణకు ఒక లీటరు నీటికి 0.2 గ్రా. థయోమితాక్సిం లేదా 0.2 గ్రా. అసిటమాప్రిడ్ పిచికారి చేయాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు శాస్త్రవేత్త డా. డి. విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రత్తిలో వేరుకుల్లు తెగులు గమనించడం జరిగింది అని దీని యాజమాన్యం కొరకు ఒక లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందు ద్రావణాన్ని చెట్ల పాదుల దగ్గర పోయాలని సూచించారు. అదేవిదంగా మామిడిలో తామర పురుగు గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు ఒక లీటరు నీటికి 5 మి.లీ. వేపనూనె కలుపుకొని పిచికారి చేయాలి. పిందె ఎదిగే దశలో ఒక లీటరు నీటికి 2 మి.లీ ఫిప్రోనిల్ 5%ఎస్ సి లేదా 1.5 గ్రా. అసిఫెట్ లేదా 0.3 గ్రా. థయోమితాక్సిం లేదా 0.3 మి.లీ స్పైనోసాడ్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.రవి కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు యస్. అనీల్ వర్మ,రైతులు పాల్గొన్నారు.